క్లుప్తంగా

కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలి

కనగల్ : అక్టోబర్ 2న నల్లగొండలో జరిగే మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ కరీంపాష, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఇరుగంటిపల్లి, జంగమయ్యగూడెం, తంగెళ్ల వారిగూడెం, చెట్లచెన్నారం, బాబాసాహెబ్‌గూడెం, చిన్నమాదారం, శేరి లింగోటం, తేలకంటిగూడెం, తిమ్మన్నగూడెం గ్రామాల్లో వారు పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు.

ఈ కేవైసీ చేసుకోవాలి

నాంపల్లి : బయోమెట్రిక్ ద్వారా ఆధార్‌కార్డును రేషన్ కార్డుతో అనుసంధానం చేయాలని తహసీల్దార్ దేవసింగ్ డీలర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చివరి తేదీని ప్రభుత్వం ప్రకటించలేదని, లబ్ధిదారులు తప్పకుండా ఈ కేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ ఆర్ఐ హమీద్, రెవెన్యూ ఆర్ఐ దయాకర్‌రెడ్డి, సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం వాయిదా

కనగల్ : దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకొను హక్కులకు గాను మంగళవారం నిర్వహించాల్సి వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి జయరామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో తేదీని ప్రకటించి వేలం పాట నిర్వహిస్తామన్నారు.

రుణమాఫీ పత్రాలు అందజేత

కనగల్ : జి.యడవల్లి పీఏసీఎస్ పరిధిలోని 18 మంది రైతులకు రూ.15 లక్షల నూతన రుణ మంజూరు పత్రాలను చైర్మన్ దోటి శ్రీనివాస్ మంగళవారం అందజేశారు. ఆయన వెంట మత్స్యశాఖ మండల చైర్మన్ బొమ్మరబోయిన భార్గవ్ తదితరులు ఉన్నారు.

ట్రస్మా అధ్యక్షుడిగా జోసఫ్

మునుగోడు : ట్రస్మా మునుగోడు మండల అధ్యక్షుడిగా మునుగోడుకు చెందిన జోసఫ్ ఎన్నికయ్యారు. మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మక్కముల రాంమోహన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నాతి సైదులు, కోశాధికారిగా కె. చంద్రమౌళి, గౌరవ అధ్యక్షుడిగా జగన్‌మోహన్ రెడ్డిలను ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి సత్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఎం. శ్యామ్‌సుందర్ రెడ్డి, జాన్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

చిట్యాల : రేషన్‌కార్డుల్లో తొలగించిన వారి పేర్లు నమోదు, ఆధార్ అప్‌డేట్ చేసేందుకు చిట్యాలలో అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల్లో పేరు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం బాధితులు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులకు షూ పంపిణీ

మర్రిగూడ : మండల పరిధిలోని శివన్నగూడ ప్రాథమిక పాఠశాలలో 115 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన డాక్టర్ కుంభం ఇంద్రారెడ్డి కుమార్తె శృతకీర్తిరెడ్డి సమకూర్చిన సుమారు రూ.40వేల విలువగల బూట్లు, సాక్సులను సర్పంచ్ చిట్యాల సబితయాదగిరిరెడ్డి మంగళవారం అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ ఐతరాజు లింగస్వామి, ప్రధానోపాధ్యాయుడు జనార్దన్, ఐఆర్‌డీ రమేష్ పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ కమిటీని తొలగించాలి

నల్లగొండ టౌన్ : నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కమిటీని వెంటనే తొలగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమలు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గడియారం సెంటర్‌లో యూనియన్ ఆధ్వర్యంలో కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పారదర్శకత లేకుండా గ్రూప్–1 పరీక్షను నిర్వహించడం సిగ్గుచేటన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్రిగూడ : పురుగుల మందు తాగిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ కె. రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిగూడ మండల పరిధిలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన సిరసవాడ నర్సింహ–యాదమ్మ దంపతులు తమకున్న 27 గుంటల భూమిని ఇటీవల విక్రయించారు. భూమి అమ్మగా వచ్చిన డబ్బులను ఇవ్వాలని వారి కుమారుడు సిరసవాడ సాయికుమార్(21) కోరగా వారు నిరాకరించారు. దీంతో మనస్తాపానికి గురైన సాయికుమార్ ఈ నెల 8వ తేదీన ఎవరూలేని సమయంలో ఇంటి వద్ద పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి సాయికుమార్‌ను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పలు గ్రామాల్లోని చౌరస్తాల్లో ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ : నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, తదితరులు



నకిరేకల్ : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కేతేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



కనగల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



జిల్లా గ్రంథాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



మునుగోడులో..



కట్టంగూర్‌లో..



గట్టుప్పల్ మండల కేంద్రంలో..

మునుగోడు అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

మునుగోడు : బీఆర్ఎస్ పార్టీతోనే మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మునుగోడు పట్టణానికి చెందిన పలువురు బీజేపీ, ఇతర పార్టీల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప ఎన్నికలో తనపై నమ్మకంతో గెలిపిస్తే సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో 10 నెలల కాలంలో నియోజకవర్గానికి దాదాపు రూ. 4వేల కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. పార్టీలో చేరినవారిలో పందుల శ్రీను, దుబ్బ రాజశేఖర్, పోలే రాజు, పందుల రాజు, సైదులు, మల్లేష్, పాలకూరి ప్రమీల, ఏర్పుల గిరి, దిలీప్, సాయి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, ఈద శరత్ బాబు, కుమారస్వామి, పందుల పాపయ్య, ఐతగోని విజయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ఫొటోగ్రాఫర్ల వినతి

మండల కేంద్రంలో భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి ఫొటోగ్రాఫర్లు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే.. ఫొటోగ్రాఫర్ల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. మాదగోని సైదులు గౌడ్, యాదయ్య, నర్సింహ, కుమారస్వామి, వెంకన్న, నాగార్జున, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

రామగిరి (నల్లగొండ) : జిల్లా వ్యాప్తంగా గణనాథుడి నిమజ్జనం బుధవారం జరగనుంది. నల్లగొండ పట్టణంలో 493 వరకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. నల్లగొండ పట్టణంలోని విగ్రహాలను నిమజ్జనానికి రెండు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. పానగల్లు బైపాస్ వద్ద వల్లభరావు చెరువు, పిట్టంపల్లి రోడ్డులోని భీమ సముద్రం చెరువు వద్ద నిమజ్జనం చేయనున్నారు. 10 ఫీట్ల లోపు విగ్రహాలు వల్లభరావు చెరువు వద్ద, 10 ఫీట్ల పైన ఉన్న విగ్రహాలను భీమ సముద్రం వద్ద నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 10 ఫీట్ల లోపు ఉన్న విగ్రహాలు రామగిరి, పానగల్లు ఫ్లైఓవర్ మీదుగా వల్లభరావు చెరువు వద్దకు, 10 ఫీట్ల పైన ఎత్తు ఉన్న విగ్రహాలు పానగల్లు బైపాస్ గుండా తీసుకెళ్లి భీమ సముద్రం చెరువులో నిమజ్జనం చేయనున్నారు. కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్, పోలీసు శాఖ అధికారులు మంగళవారం నిమజ్జనం జరిగే ప్రాంతాలను సందర్శించారు.

సీసీఎంబీని సందర్శించిన ఎన్జీ కళాశాల విద్యార్థులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎన్జీ కళాశాల విద్యార్థులు మంగళవారం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులార్ బయాలజీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్జీ కళాశాల మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ ఇన్‌ఛార్జ్ బి.నాగరాజు మాట్లాడుతూ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సందర్శించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ పరిశోధన పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ ఏ.దుర్గా ప్రసాద్, పీడీ కడారి మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల పరిధిలోని తేలకంటిగూడెం గ్రామానికి చెందిన వట్టికోటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం స్థానిక సర్పంచ్ బోగరి రాంబాబు ద్వారా రూ.20 వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాషరాజు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని తిరగండ్లపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త సిరసవాడ సాయి రెండు వారాల క్రితం క్రిమి సంహారక మందు తాగి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి రూ.20వేలు, ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి రూ.10వేలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.

నల్లగొండ : పట్టణంలోని 3వ వార్డు లెప్రసీ కాలనీకి చెందిన కుక్కమూడి దేవదానం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బాధిత కుటుంబానికి పంపిన రూ.20 వేల సహాయాన్ని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అందజేశారు. అదేవిధంగా పాతబస్తీ 27వ వార్డుకు చెందిన అనుముల రవీంద్రచారి మృతి చెందగా ఎంపీ కోమటిరెడ్డి.. గుమ్ముల మోహన్ రెడ్డి ద్వారా రూ.20వేల ఆర్థిక సాయం అందించారు.

ఉచిత వైద్యశిబిరం

రామగిరి(నల్లగొండ): ప్రపంచ చెవిటి దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి, సూర్యకిరణ్, ప్రిన్సిపాల్ డి.నాగలక్ష్మి, డాక్టర్ బి.అపర్ణవాణి, డాక్టర్ ఎస్.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు..

నల్లగొండ టూటౌన్ : స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎస్బీఆర్ గార్డెన్స్‌లో మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది కార్మికులకు విజయదుర్గ ఆస్పత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, సురిగి శంకర్, పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



నకిరేకల్ : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

నకిరేకల్ : అంగన్‌వాడీ సిబ్బంది నకిరేకల్‌లో మంగళవారం బతుకమ్మలతో నిరసన తెలిపి మెయిన్ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ నాయకుడు వంటిపాక వెంకటేశ్వర్లు, పాడిచెట్టి నాగమణి, లతీఫా, సుజాత, సుభాషిని, అరుణ, శోభ, చంద్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, అండాలు, సైదమ్మ, జ్యోతి, కమల పాల్గొన్నారు.

చండూరు : మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మద్దతు ప్రకటించారు.

ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలి

కట్టంగూర్ : కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, పెంజర్ల సైదులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, మండల అధ్యక్షురాలు దనలక్ష్మి, రేణుక, భారతి, సుజాత, సంధ్య, అనిత పార్వతమ్మ, శ్రీదేవి, అంజయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, కొరే లలిత, మమత, సునీత, అండాలు, రజిత, విజయలక్ష్మీ, యాదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

గణేశ్ మండపాల వద్ద పూజలు, అన్నదానాలు



నల్లగొండ పట్టణంలో 19వ వార్డులో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల, జనార్దన్ రావు



బీటీఎస్‌లోని ఫారెస్ట్ కార్యాలయం రోడ్డులో..

కనగల్ : మండల పరిధిలోని ఎం గౌరారం గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, దోరెపల్లి, ఎం గౌరారం, లచ్చుగూడెం, అమ్మగూడెం, జి యడవల్లి, కురంపల్లి గ్రామాల్లో నాగం వర్షిత్‌రెడ్డి గణేశ్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారి వెంట బీజేపీ నాయకులు తిరందాసు కనకయ్య, గోన ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

చండూరు : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ–వెంకన్న దంపతులు గణపతి హోమం నిర్వహించారు. స్థానిక నాయకులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని 48వ వార్డు ఎన్జీ కాలనీలో గణేశ్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ యామ కవితదయాకర్, వార్డు అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, పుట్ట సుధాకర్‌రెడ్డి, గుండ రాము, సోమయ్య, నితీష్, భరత్, మహేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద గ్రామానికి చెందిన పగిళ్ల వెంకటేష్–సునీత దంపతులు మంగళవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నల్లగొండలోని కంచర్ల టవర్స్ అపార్ట్‌మెంట్‌లో...

చిట్యాల : మండలంలోని పెద్ద కాపర్తి గ్రామం బీసీ కాలనీలో వినాయకుడి మండపం వద్ద మంగళవారం రాత్రి చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కేతేపల్లి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. చీకటిగూడెంలో ఎంపీటీసీ దాచేపల్లి నర్మదనాగేశ్వరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శాలిగౌరారం : వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా శాలిగౌరారంకు చెందిన వీధి భాగవతం కళాకారులు కళాప్రదర్శన నిర్వహించారు. బాలిశెట్టిగూడెం, అంబారిపేటలో ప్రదర్శించిన 'శివగంగా కళ్యాణం'వీధి భాగవతం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీగా మారుస్తున్నా

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కలెక్టర్ కర్ణన్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, చైర్మన్ సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : తాను ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీ మారుస్తున్నానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి మునుగోడ్ ఈద్గా వరకు రూ. 4.87 కోట్లతో విస్తరించిన రోడ్డును మంగళవారం కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూల్ నుంచి హిమగిరి కాలనీ మీదుగా డీవీకే రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు వస్తున్నాయనగానే మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే వారి మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న తరువాత నల్లగొండ పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వందల కోట్లు నిధులు తెచ్చి ప్రధాన రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్ల నిర్మాణం, సుందరీకరణ పనులు, మురుగు కాలువలు, నాలాలు నిర్మించామన్నారు. అనంతరం కొండచెల్మ ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, పూజిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి



చిట్యాల : ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. చిట్యాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు, 22 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 58 జీఓ ద్వారా చిట్యాల, ఎలికట్టె గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాయని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.దశరథ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎంపీపీ కొలను సునిత, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెంకు చెందిన మండల మంజులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీ చెక్కును మంగళవారం నకిరేకల్‌లో బాధితరాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. అనంతరం కట్టంగూర్‌లోని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి, పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సింహ, అంతటి శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కంచర్లపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : తన అనుచరులపై పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు పిల్లి రామరాజుయాదవ్ మంగళవారం ఏఎస్పీ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల నల్లగొండ పట్టణం, కనగల్ మండలంలో పోలీసులు తమ వాహనాలను నిలిపివేశారని, పోలీసులు తన అనుచరులను బెదిరింపులకు గురిచేయడంపై డీఎస్పీ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు పెద్ద గడియారం సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఆయన వెంట అల్లి సుభాష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పిల్లి రామరాజు యాదవ్

రూ.లక్ష వరకు రుణమాఫీ వర్తిస్తుంది

మర్రిగూడ : రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.లక్ష వరకు రుణమాఫీ వర్తిస్తుందని సహకార సంఘం చైర్మన్ బాలం నర్సింహ అన్నారు. మంగళవారం శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం 58వ సర్వసభ్య సమావేశం బాలం నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రుణాలు విడతలవారీగా అందుతుందని, ఎవరూ ఎలాంటి అపోహలకు గురికాకుండా రుణాలను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎండీ హరీశ్, సీఈఓ మనోహర్‌రావు, వైస్ చైర్మన్ రంగినేని యాదగిరిరావు, సిబ్బంది బండి మధు, వెంకటేష్, కిరణ్, రాజశేఖర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు కడుతున్న వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని, కబ్జాదారులు తనను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బీఎస్పీకి చెందిన పందుల సురేష్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని కోరారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

రామగిరి(నల్లగొండ): హత్య కేసులో ముగ్గురు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ జిల్లా అదనపు కోర్టు జడ్జి ఏ. జయరాజు మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కొండమల్లేపల్లి మండలం గౌరీతండాకు చెందిన రమావత్ తార, రవికుమార్‌కు 2006లో వివాహం జరిగింది. రవికుమార్ పశువుల సంత వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ చేస్తుంటాడు. స్నేహితుల ద్వారా మహబూబాబాద్‌కు చెందిన గుగులోతు రాముతో తారకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరి మధ్య పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త రవిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని తార తన ప్రియుడు రాముతో కలిసి హత్య చేయాలని పథకం రచించింది. దీనికి రాము స్నేహితుడైన సురేష్ సహాయం తీసుకున్నారు. 2014 జులై 16వ తేదీన ఇంట్లో నిద్రిస్తున్న రవిపై రాము, తార, సురేష్ కత్తులు, రాళ్లతో దాడి చేసి చంపేశారు. హత్య చేసిన అనంతరం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన భర్త రవిని హత్య చేసినట్లు తార పోలీసులకు ఫిర్యాదు చేసింది. 41 రోజుల తర్వాత అనుమానం వచ్చిన పోలీసులు తార ఫోన్ రికార్డులను పరిశీలించి ఆమే రవి హత్యకు ప్రధాన సూత్రధారి అని నిర్ధారణకు వచ్చారు. సాక్షాధారాలతో తార, రాము, సురేష్‌ను కోర్టులో హాజరుపరిచారు. కోర్టు లైజన్ పి. నరేందర్, దేవరకొండ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి. లింగయ్య సరైన సాక్షాధారాలను కోర్టుకు అందజేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిరిగిరి వెంకటరెడ్డి వాదనలతో ఏకీభవించిన మొదటి అదనపు కోర్టు జడ్జి ఏ. జయరాజు ఏ1 రాము, ఏ2 తారకు జీవిత ఖైదు రూ.10వేల జరిమానా చొప్పున, ఏ3 సురేష్‌కు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.

మండల కోఆర్డినేటర్‌గా రాజు ప్రజాపతి

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన నీలకంఠం రాజు ప్రజాపతిని చిట్యాల మండల శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ నిడిగొండ నరేష్ ప్రజాపతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి జిల్లాకు నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

నల్లగొండ టౌన్ : ప్రతి జిల్లాకు ఒక నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని గీతపనివారల సంఘం రాష్ట్ర నాయకుడు పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం వెయ్యి కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాయికింది సైదులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

చిట్యాల : మహిళా సంఘాలకు ఇరవై లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మహిళా సంఘాల సభ్యులు మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ బి.లాజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

స్టాండ్ మగ్గాలకు దరఖాస్తు చేసుకోవాలి

చిట్యాల : జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులు స్టాండ్ మగ్గాలకు దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ పెద్ది నరేందర్ తెలిపారు. చిట్యాలలో మంగళవారం జరిగిన సంఘం మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ లోపు నల్లగొండలోని ఏడీ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని పేర్కొన్నారు. మిర్యాల శ్రీను, గంజి తులసీదాస్, సంగిశెట్టి మనోహర్, చేపూరి శ్రీనివాస్, మేనేజర్ కందగట్ల గణేశ్ పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించిన నిరుపేద యువకుడు



బొల్లెద్దు గణేశ్

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధి పెరిందేవిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు ఇండియన్ ఆర్మీ అగ్నిపథ్‌కు ఎంపికయ్యాడు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో జనరల్ డ్యూటీ జీడీ విభాగంలో అర్హత సాధించాడు. అదే గ్రామానికి చెందిన బొల్లెద్దు ఆంద్రయ్య మణెమ్మల నలుగురు సంతానం. తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ ఇద్దరు కుమారులు, కుమార్తెలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు.